


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 6 | జనవరి | 2025 ◆ పేజీలు : 5

## కాపురాలు దిద్దుతున్న...
# ఖాకీలు

2 లో..

◆ కరీంనగర్ క్రైమ్, ప్రజాజ్యోతి

కాపురాలు దిద్దుతున్న ఖాకీలు

కౌన్సెలింగ్ తో తిరిగి ఒక్కటవుతున్న దంపతులు

కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ పై ప్రశంసలు

గోడవలతో ఆ దాణకెళ్తే.. తిరిగి కలిసే వస్తున్నారు

గతేడాది 1145 కుటుంబాలను కలిపిన పోలీసులు

పెళ్లి అనేది ఒక అద్భుతమైన బంధం.మూడు ముళ్లతో వందేళ్లు కలిసి బ్రతికే అద్భుతమైన ఘట్టం.అందుకే ఈ బంధానికి అందరు విలువ ఇస్తారు,నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు.కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు.ఇలా ఒక్కరు ఇద్దరు కాదు వందల జంటలు ఈ బాట పడుతున్నాయి.ఈ క్రమంలో పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్న పలు జంటలకు పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తున్నారు. ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించి కాపురాలను నిలబెడుతున్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

భారీ ఎత్తున రక్తదానం చేసిన యువకులు

జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

జగిత్యాల లో భారీగా వెలసిన ఫ్లెక్సీలు

భారీ ర్యాలీ , 5000 మందికి పైననే అన్నదానం

ప్రజా సేవకుడుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్



జగిత్యాల బ్యూరో జనవరి 05 ప్రజా జ్యోతి:

ప్రజా సేవకుడు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అని ప్రభుత్వ విప్ వడ్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.. పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో వారిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదం శేష వస్త్రం స్వామి వారి చిత్ర పటాన్ని వారికి అందజేశారు. అనంతరం జన్మదిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా భారీ సంఖ్యలో యువకులు కార్యకర్తలు రక్తదానం చేశారు రక్తధాతలకు ప్రశంస పత్రాలను అందజేశారు.ఎమ్మెల్యే లక్ష్మి కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు పట్టబద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కృప కటాక్షాలు వారి పైన ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సంవత్సరాల తన

# జమ్మికుంట లో..
# ఘోర రోడ్డు ప్రమాదం

కారు ద్విచక్రవాహనం ఢీ

గాలిలోకి ఎగిరిపడ్డ ఇద్దరు వ్యక్తులు

ఒకరు మృతి మరొకరి పరిస్థితి విషమం



జమ్మికుంట, జనవరి5,ప్రజాజ్యోతి :

జమ్మికుంట పట్టణంలో ఘోరమైన రోడ్డు ప్రమాదం చోటు చేసుకొని ద్విచక్ర వాహనదారులకు పరిస్థితి విషమంగా ఉంది.. వివరాల్లోకి వెళ్తే జమ్మికుంట పట్టణ శివారులో హుజురాబాద్ నుండి వస్తున్న పట్టణానికి చెందిన ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి చెందిన కారు హుజురాబాద్ నుండి జమ్మికుంట కి వస్తున్నా క్రమంలో జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామానికి చెందిన దొడ్డే రాజయ్య అనే వ్యక్తితో పాటు కమలపూర్ మండలం గుండెడు గ్రామానికి చెందిన గుడికందుల సంపత్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనం

మిగతా 2 లో...

## క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి (జనవరి 05) ప్రజా జ్యోతి



ధర్మారం మండలం ఖమ్మర్ఖాన్ పేట గ్రామంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఖమ్మర్ఖాన్ పేట ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నీకి సంబంధించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన అన్నారం జట్టుకు 30వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అదే విధంగా రన్నరప్ గా నిలిచిన ఖమ్మర్ఖాన్ పేట జట్టుకు 15వేల రూపాయల నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.ఈ సందర్భంగా టోర్నీలో విజయం సాధించిన జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని,ఆట అన్నక గెలుపు ఓటములు సహజమని,ఓడిన వారు నిరాశ చెందకుండా మరింత కష్టపడాలనీ,ఇంత పెద్ద ఎత్తున టోర్నీని నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందిస్తున్నామని,కుల మతాలతో సంబంధం లేకుండా అందరూ కలిసి ఉండే ఆర్గనైజేషన్ ఉంది అంటే అది కేవలం క్రీడలు,క్రీడ మైదానమే అని,క్రీడాకారుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘోర రోడ్డు ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి...)

ఎక్స్ ఎల్ వాహనం పై వెళ్తుండగా యూటర్న్ తీసుకునే క్రమంలో కారు బలంగా ఢీ కొనడంతో ఇద్దరు గాలిలో కి ఎగిరి ముందుకు పడగ తీవ్ర గాయాలు అయ్యాయి. రాజయ్య కాలు విరగగా, సంపత్ తలకు బలమైన తీవ్ర గాయాలు అయ్యాయి..స్థానికులు క్షతగాత్రుల బంధువులకు సమాచారం ఇవ్వగా వెంటనే 108 ద్వారా హుజరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం తరలించారు. ఎంజీఎం హాస్పిటల్ లో వైద్యులు చికిత్స చేస్తుండగానే గుడికందుల సంపత్ 55 సంవత్సరాలు మృతి చెందినట్లు పోలీసులు స్థానికులు తెలిపారు..సంపత్ ప్రస్తుతం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతినగర్ లో నివసిస్తున్నారు. ..మృతునికి భార్య నిర్మల తో పాటు ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు.

## ఆపి, రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, జనవరి 5, ప్రజా జ్యోతి.**

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గనికి చెందిన నిరుపేదలు 15 మంది కి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసి, ఉచిత కంటి అద్దాలు మందులు పంపిణి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో డా.విజయ్,మాజీ సర్పంచ్ రమణ రావు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన తోటి కార్మికునికి చేయుతనదించిన ఆర్టీసీ సిబ్బంది



**జగిత్యాల, జనవరి 5, ప్రజా జ్యోతి:**

జగిత్యాల ఆర్టీసి డిపోలో పని చేస్తున్న సంపత్ అనే కండక్టర్ మృతి చెందగా ఆయన కుటుంబాన్ని ఆదుకోవడానికి డిపోలోని తోటి ఉద్యోగులు కలిసి సేకరించిన మొత్తం రూపాయలు 94,600నుండి 28,000రూపాయల నగదు, 6 నెలలకు ఇంటికి సరిపడా నిత్యావసర సరుకులు మరియు 50 వేలు రూపాయలను బాండ్ రూపకంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు మధుకర్, రాజ్ కుమార్, భీమరాజం, బొజ్జ లక్ష్మీ నర్సయ్య, అరూన్ కూమార్, జి. రాజ్ కుమార్, భిక్షపతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాపురాలు దిద్దుతున్న ఖాకీలు

**కరీంనగర్ క్రైం, జనవరి 05, ప్రజాజ్యోతి,**

పెళ్లి అనేది ఒక అద్భుతమైన బంధం.మూడు ముళ్లతో వందేళ్లు కలిసి బ్రతికె అద్భుతమైన ఘట్టం.అందుకే ఈ బంధానికి అందరు విలువ ఇస్తారు, నిండు నూరేళ్లు అన్యోన్యంగా కలిసి జీవించాల్సిన జంటలు చిన్న చిన్న కారణాలతో మూడుముళ్ల బంధాన్ని తెంచుకుంటున్నారు.కలిసి బతికేందుకు ససేమిరా అంటున్నారు.ఇలా ఒక్కరు ఇద్దరు కాదు వందల జంటలు ఈ బాట పడుతున్నాయి.ఈ క్రమంలో పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కుతున్న పలు జంటలకు పోలీసులు కౌన్సె లింగ్ ఇస్తున్నారు.ఇద్దరి మధ్య సయోధ్య కుదిరించి కాపురాలను నిలబెడుతున్నారు.కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ లో భార్యాభర్తలు గొడవలు పడి విడాకులు తీసుకునే వరకు వెళ్లినా..తిరిగి భార్యభర్తలు కలిసి పోయి వచ్చేలా కరీంనగర్ మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత కౌన్సిలింగ్ ఇచ్చి చక్కగా కలిసి పోయి సంసారం సాగేలా సయోధ్య చేస్తున్నారు.కరీంనగర్ మహిళ పోలీస్ స్టేషన్ లో 2024 సంవత్సరంలో మొత్తం 1258 ఫిర్యాదులు రాగా అందులో 113 కేసులను మాత్రమే ఫైల్ చేశారు,కౌన్సిలింగ్ ద్వారా 1145 కుటుంబాలకు కొత్త జీవితాలను అందించారు.

### టెక్నాలజీ వేగంగా పెరుగడమే కారణం

టెక్నాలజీ అత్యంత వేగంగా పెరుగుతుండటంతో ఉద్యోగాల పేరిట దూరదూర ప్రాంతాలకు వెళుతున్నారు. దీంతో ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోతున్నాయి.భార్యాభర్తల మధ్య అహం,అపార్థం,అనుమానాలు ఒకరిపై ఒకరికి అపనమ్మకాలతో విభేదాలు వస్తున్నాయి. నాలుగు గోడల మధ్య సర్దుకుపోవాల్సిన బంధాలు చాలావరకు రోడ్డున పడుతున్నాయి. చిన్న సమస్య కూడా చివరికి పెద్ద గాలివానలా మారుతోంది.భార్య భర్తల మధ్య అగాధం పెరిగి చివరికి విడిపోయేందుకు సిద్ధమై పోలీసుస్టేషన్ మెట్లు ఎక్కుతున్నారు.

### పెద్దలు కుదిర్చిన సంబంధంమైనా కూలిపోతున్నాయి

ప్రేమ పెళ్లి అయినా పెద్దలు కుదిర్చిన సంబంధంమైనా పెళ్లైనా ఏదైనా సంవత్సరం లోపే కాపురాలు కూలిపోతున్నాయి.చిన్న చిన్న కారణాలకే పెళ్లిల్లు పెటాకులవుతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ ల వాడకం పెరిగిన తరువాత విడాకుల సంఖ్య పెరుగుతోంది. క్షణికావేశంలో భార్య భర్తలు విడిపోతున్నారు. ఎంతప్రయత్నించినా కలిసి ఉండం అంటున్నారు. జీవితాంతం ఒకరికి ఒకరు తోడు ఉండాలని కోరుకుంటూ ఒక్కటవుతారు.పెళ్లి చేసుకునే సమయంలో ఎన్నో ప్రమాణాలు చేసుకుంటారు. జీవితాంతం ఒకరికి ఒకరు కష్టాల్లో, సుఖాల్లో తోడుగా నిలుస్తామని వాగ్ధానాలు చేస్తారు.అయితే ఇదంతా మూనాళ్ల ముచ్చటే అవుతోంది.ఈరోజుల్లో 40 శాతానికి పైగా పెళ్లిల్లు పెటాకులవుతున్నాయి. పెళ్లైన ఒకటి, రెండేళ్లకే కాపారాలను కూల్చేసుకుంటున్నారు.అది కూడా చిన్నచిన్న కారణాలకు కూడా విడిపోవడమే బెటర్ అనుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా,స్మార్ట్ ఫోన్లు పెరగడంతో భార్యభర్తల మధ్య అనుబంధాలు దూరమై అనుమానాలు పెరుగుతున్నాయి.ఈ కారణంతోనే అనేక జంటలు విడిపోతున్నాయి.

### ఫ్యామిలీ కౌన్సెలింగ్ సత్ఫలితాలిస్తున్నది

### మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.శ్రీలత



మహిళా పోలీస్ స్టేషన్ లో ఫ్యామిలీ కౌన్సెలింగ్ సత్ఫలితాలిస్తున్నది. సమస్య పరిషారం కొరకు పోలీస్ స్టేషన్ కు పిలిపించి వేర్వేరుగా కౌన్సెలింగ్ ఇస్తున్నాము.చిన్నచిన్న విషయాలకే భార్యాభర్తల మధ్య తలెత్తుతున్న విభేదాల వల్ల వారిమధ్య దూరం పెరుగుతోంది.ఇద్దరి మధ్య క్షమాగుణం, సర్దుకుపోయే మనస్తత్వం ఉంటే వారి జీవితం సాఫీగా సాగుతుంది.అవగాహన లోపంతో మూడుముళ్ల బంధాలు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి.ప్రస్తుతం పెళ్లయిన సంవత్సరంలోపే కేసులు,విడాకుల కోసం పోలీసు స్టేషన్లకు రావడం బాధాకరం,పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.మాతో పాటు పెద్ద మనుషుల సమక్షంలో భార్యభర్తలను కలుపుతున్నాం.రకరకాల ఫిర్యాదులు వస్తున్నాయి.వీటిలో ఎక్కువగా ప్రేమ పెళ్లిళ్లు,వివాహేతర సంబంధాలు, అనుమానం లాంటి కేసులు ఎక్కువగా ఉన్నాయి.వీరికి కూడా కౌన్సెలింగ్ ద్వారా అవగాహన కల్పించి భార్యాభర్తలను కలుపుతున్నాం.తరువాత కూడా ఆ దంపతులు ఎలా ఉండేది పరిశీలిస్తున్నాం.

# ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)

రాజకీయ జీవితంలో ప్రజాసేవ పరమావధిగా పనిచేశాడని పదవిలో ఉన్న లేకపోయినా ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి సేవకే అంకితమయ్యాడు తప్ప పదవుల కోసం ఏనాడు ప్రయాస పడలేదని పేర్కొన్నారు. ఇలాంటి నాయకులను మనం జీవితంలో ఎక్కడ ఎప్పుడూ చూడలేమని ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలే తెలుసుకుంటూ ఎంత దూరం ఏ ప్రాంతం వెళ్లిన వెంటనే జగిత్యాల చేరుకొని నియోజకవర్గ ప్రజలు మంచి చెడులు చూసుకోవడం తప్ప వేరే ఆలోచన ఉండదని అందులో భాగంగా అభివృద్ధిలో తనకంటూ ప్రత్యేక స్థానం ఉన్నదని జేఎన్టీయూ కాలేజీ మొదలుకొని నా సెంటర్ మహిళా డిగ్రీ కళాశాల పొలాస వ్యవసాయ కళాశాల పశువుల దావకాన తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని చెప్పుకుంటూ పోతే సమయం సరిపోదని పేర్కొన్నారు ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా నుండి కాక ఇతర జిల్లా నుండి అనేకమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు మహిళలు ఉద్యోగులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి కలిసి శాలువాతో సన్మానం చేసి పూల బోకి అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజా సేవకి అంకితమై పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని ఎప్పుడు ఎవరిని భేదాభిప్రాయాలు లేకుండా అభివృద్ధితో పాటు సహాయ సహకారాలు అందించడమే తన గుణమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జగిత్యాల నియోజకవర్గంలోని సర్పంచులు ఎంపీపీలు జడ్పిటిసిలు ఎంపీటీసీలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళలు కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం అనంతరం భారీ ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా 5000 మంది అన్నదానం కార్యక్రమంలో పాల్గొని జీవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్ పొలాస నందయ్య బండ శంకర్ పొలాస మాజీ సర్పంచ్ రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గాజుల రాజేందర్ దుర్గయ్య, కమటాల శ్రీనివాస్ రేపల్లె కృష్ణ రమేష్ రావు ఉప్పల అశోక్ కుమార్ మహిపాల్ స్వామి రెడ్డి రాజేష్, కార్యకర్తలు మహిళలు





తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి..

**సుల్తానాబాద్ జనవరి 5 (ప్రజా జ్యోతి ):**

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పెద్దపల్లి జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు అన్నారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెహ్రూ యువకేంద్రం, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన 150మంది క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, షటిల్ బ్యాట్మెంటన్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గంలో



నడవకుండా సన్మార్గం లో నడవడానికి క్రీడలు దోహదపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యనికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారులు గెలుపోవటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. వాలీబాల్ విజేతగా సుల్తానాబాద్ జట్టు, ద్వితీయ బహుమతిగా సుల్తాన్పూర్ జట్టుగెలుచుకున్నారు. కబడ్డీపోటీలలో పోత్కపల్లి జట్టు ప్రథమ బహుమతి గెలుచుకోగా సుల్తానాబాద్ జట్టు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, రన్నింగ్, షాట్ పుట్ విజేతగా నిలిచిన జట్లకు రూ 4 వేల విలువ గల స్పోర్ట్స్ కిట్, మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ డి ఆంజనేయులు, స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమీర్ శెట్టి తిరుపతి, సీనియర్ క్రీడాకారుడు జిలాని, సత్యం సతీష్, నెహ్రూ యువ కేంద్రం సభ్యులు మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాఫ్టన్ మోటార్స్ తొలి అవుట్లెట్ కరీంనగర్లో ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, జనవరి 5, ప్రజాజ్యోతి,**




సుస్థిరతకు అంకితమైన హైదరాబాదీ కంపెనీ గ్రాఫ్టన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్ లో తన మొదటి యాజమాన్య అవుట్లెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని, గ్రాఫ్టన్ మోటార్స్ వ్యవస్థాపకుడు సీఈఓ పరశురామ్ పాకా అన్నారు. ఆదివారం నగరం లోని బైపాస్ రోడ్ లోని, ఆటోనగర్ లో గ్రాఫ్టన్ మోటార్స్ షోరూంను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఫుల్-స్టాక్ ఈవీ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ అయిన గ్రాఫ్టన్, భారతదేశం లోపు ప్రతి మూలకు సుస్థిర, అధునాతన మొబిలిటీ పరిష్కారాలను అందించాలనే తమ సంకల్పానికి తొలి అడుగులు వేస్తోంది న్నారు. "గ్రాఫ్టన్ మోటార్స్ పర్యావరణానికి మేలు చేసే మార్గాలను చూపుతాయన్నారు. మా సంస్థ కేవలం ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా హరిత భవిష్యత్తుకు కూడా దారి చూపుతాయన్నారు. "మా ప్రయాణానికి చురుకుదనం ఇచ్చిన ఈ ప్రాంతంలో అవుట్లెట్ ప్రారంభించడం నాకు గర్వంగా ఉందన్నారు. పారదర్శకమైన అభివృద్ధికి ప్రతీకగా, పరశురామ్ తన చిన్ననాటి ఉపాధ్యాయునికి మొదటి రిజిస్టర్డ్ గ్రాఫ్టన్ క్వాంటా ఈవీను బహుకరించారు. తమ సంస్థ నుండి తయారుచేసిన మోటార్ సైకిల్ క్వాంటా, భారతదేశపు తొలి పూర్తి స్థాయి మేడ్ ఇన్ ఇండియా ఈవీ మోటార్ సైకిల్ అన్నారు. కేవలం 6.5 రోజుల్లో కాశ్మీర్ టు కన్యాకుమారి వరకు 4,011.9 కిలోమీటర్లు ఈ వాహనం ప్రయాణించి ప్రపంచ రికార్డ్ సాధించిందని తెలిపారు. శక్తివంతమైన బిఎల్ డీసీ హబ్ మోటార్, అధునాతన ఎల్ ఎంఎఫ్పి బ్యాటరీ, అధిక పనితీరు, అన్ని రోడ్ల పరిస్థితులకు అనుకూలమైందని పేర్కొన్నారు. క్వాంటాతో కేవలం రూ.20-రూ.30 లో 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చుని తెలిపారు. ఇది సంప్రదాయ పెట్రోల్ వాహనాలతో పోలిస్తే అధిక ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు షోరూం నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

# కేరళ గురు స్వామిని సన్మానించిన ఆలయ కమిటీ

**కరీంనగర్, జనవరి 5, ప్రజాజ్యోతి,**

కేరళ రాష్ట్రానికి చెందిన గురు స్వామి అనూప్ నంభో్త్రి , రాఖాడి ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం కిసాన్ నగర్ లోని శ్రీ విజదుర్గదేవి దేవాలయ అమ్మవారి దర్శించుకున్నారు. గురుస్వామి అనుప్ నంబోత్రీ, రాఖాడి లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు , డాక్టర్ వసంతరావు (డి ఎం అండ్ హెచ్ ఓ రాజన్న సిరిసిల్ల) ,రామ్ శంకర్, సంతోష్ ,సత్యం, హరి హర చారీ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల అభివృద్ధిలో పాఠశాలల పాత్ర కీలకం

## సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్

**గోదావరిఖని, జనవరి 4 (ప్రజాజ్యోతి )**

విద్యార్థులు అభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి చేరుకోవడానికి పాఠశాలలు ఎంతగానో దోహదపడతాయని సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ అన్నారు. ఆదివారం గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో ఓరియెంటేషన్ ప్రోగ్రాం ఫర్ ఆల్ స్కూల్స్ అనే కార్యక్రమం నిర్వహించారు. జీఎం డి.లలిత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని సెక్టార్- 2, సెక్టార్-3, సి.సిసి, మందమర్రి, గోలేటి, భూపాలపల్లి, సింగరేణి పాఠశాలల నుండి 200మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తరగతి గదిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయులు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. భవిష్యత్తులో పాఠశాలల అభివృద్ధికి సరియైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. డి.జి.యం. పర్సనల్ డి.కిరణ్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యస్ఓటు జియం గోపాల్ సింగ్, 11గ్రూప్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, మోటివేటర్ సింగ్ రాజు, డా.లక్ష్మి వాణి, సింగరేణి పాఠశాల సెక్టార్ 2 కరస్పాండెంట్, పాఠశాల హెడ్మాస్టర్ బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సమిష్టిగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

## మాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, అంజన్ కుమార్



**కరీంనగర్ టౌన్, జనవరి 05, ప్రజాజ్యోతి,**

సమిష్టిగా ఆదర్శనగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని మాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి-అంజన్ కుమార్ అన్నారు, కరీంనగర్ లోని ఆదర్శనగర్ కాలనీకి నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆదివారం మాజి కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి-అంజన్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని తక్షణ పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీలో అన్ని పండుగలను మతసామరస్యంగా జరుపుకొని ఆదర్శనగర్ ఆదర్శంగా నిలువాలన్నారు, స్వచ్ఛ కాలనీ, పచ్చదనం సహా పలు అంశాలలో ప్రజలను భాగస్వాములు చేస్తూ ముందుకు సాగాలని కోరారు, ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు వై. సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కాసర్ల ప్రభాకర్, కోశాధికారి బి.గంగాధర్, గౌరవ అధ్యక్షుడు యు.రామస్వామి, కోవెలశర్మ ,యూత్ ఆర్గనైజర్ దేవ జగదీశ్, సభాధ్యక్షులుగా మధుసూధన్, కాలనీ కమిటి సభ్యులు రాజయ్య, ఉస్మాన్, రాజేష్ నాత, దేవమల్లయ్య, గందం వెంకన్న, రియాజ్, మద్ది సంపత్, మదన్, బొల్లం రామచంద్రం, గంటల క్షినారాయణ, నరేందర్ రెడ్డి, డా.రవి, అభిషేక్, శ్రీధర్, పురుషోత్తం, హరి ఇతర కాలని సభ్యులు పాల్గొన్నారు.

# లంబాడిపల్లేలో ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు...

## బహుమతులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్..



**చిగురుమామిడి జనవరి 05(ప్రజాజ్యోతి )**

:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మహిళా సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు 13మంది పోటీలో పాల్గొని సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటారు. మహిళలు వేసిన ముగ్గులు గ్రామస్తులు ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశాయి. ఇందులో మొదటి బహుమతి వేముల రోజా, రెండవ బహుమతి కయ్య మౌనిక, మూడో బహుమతి ఆది పూజిత, నాలుగో బహుమతి ఎనగందుల అక్షిత, ఐదవ బహుమతి కయ్యం శ్రీనిక బహుమతులను గెలుచుకున్నారు. గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు గడ్డం శ్రీలత, వివోఏ వడియాల కవిత, మహిళలు గంజి మనవ్వ, వేముల పద్మ, చెందబోయిన మంజుల, నాయకపు హేమ, కొక్కుల మమత, దాసరి పూజ, ఆది మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారందరికీ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చందబోయిన సంపత్ యాదవ్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయుడు ముద్రకోల మురళి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చందబోయిన సంపత్ యాదవ్, పాలకేదనం చైర్మన్ ఐరెడ్డి అనంతరెడ్డి, ఐరెడ్డి రాజిరెడ్డి, చందబోయిన రాజు, హనుమన్లకన కారెడ్డి, చందబోయిన పరశురాములు యాదవ్, చందబోయిన రాజు వేముల సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బందారిపల్లి రాజు పాల్గొన్నారు.



# మండల కేంద్రం నుండి మంథని రహదారికి నిధులు మంజూరు

### రైతులకు అండదండగా కాంగ్రెస్ పార్టీ ఏ విషయంలో నైనా ముందు ఉంటుంది

### రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**ముత్తారం జనవరి ,05 (ప్రజా జ్యోతి)**





రైతుకు సంబంధించిన ఏ విషయంలో నైనారాజీలేకుండాప్రభుత్వందుకు పోతుంది రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండలంలో పర్యటించిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ముత్తారం మండల కేంద్రం నుండి మంథని వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నాలకు క్వింటల్ కు 500/– రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు, ఈనెల 26 జనవరి నుండి రైతులకు రైతు భరోసా పథకం ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించారు. రైతులకు సంబంధించిన రైతు బోనస్ను మర్చిపోయారని ప్రతిపక్షాలకు చెందినవారు రైతులను అయోమయంలో గురిచేసి పబ్బం గడుపుతున్నారని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గత ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని ఇప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకుంటూ మేము ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని మరో సారి తెలిపారు.ఓడేడు మానేరు నదిపై గత ప్రభుత్వ హయాంలో వంతేన నిర్మాణం మొదలుపెట్టిన నిర్మాణంలో జాప్యం చేసి నాసిరకం నిర్మాణం చేపట్టడం వల్ల గాలి వానకే బ్రిడ్జిపై ఉన్న గేడర్లు కూలిపోయాయని, ఆ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు, డ్యాములు కూలిపోయాయని అని తెలిపారు కానీ మరోసారి ఓడేడు మానేరు నదిపై వంతెనను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశామని టెండర్లు పూర్తయి కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టారని, ఇంజనీరింగ్ అధికారులు బ్రిడ్జి నిర్మాణం నాణ్యతతో, సరైన సమయంలో పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, పిఎస్ సి చైర్మన్ అల్లాడి యాదగిరిరావు మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల రాజయ్య మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజిద్ షాషా, సీనియర్నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గా పెద్ది కుమార్

### నియామక పత్రం అందజేసిన వొడితల ప్రణవ్



**ఇల్లందకుంట, జనవరి5, ప్రజాజ్యోతి:**

ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా పెద్ది కుమార్ ని నియమిస్తూ ఉత్తర్వులని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జారీ చేయగా ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శాలువతో సత్కరించి నియామక పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ మాట్లాడుతూ పెద్ది కుమార్ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ మండలంలో కార్యకర్తలను సమన్వయ పరచడానికి తను చేసిన కృషికి ఫలితంగా మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు తెలిపారు.. అనంతరం పెద్ద కుమారు మాట్లాడుతూ గతంలో ఎన్ ఎస్ వి ఐ ఉమ్మడి మండల అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధిగా, 2004లో ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ గా పనిచేసినట్లు తెలిపారు..గతంలో పార్టీ కోసం పనిచేసిన తనను గుర్తించి మరోసారి ఇల్లందకుంట మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ కి, కార్యకర్తలకి ధన్యవాదాలు తెలిపారు.

## కూతురు మతంతర వివాహం.. తండ్రి ఆత్మహత్య

**జమ్మికుంట, జనవరి5,ప్రజాజ్యోతి:**

కూతురు మతాంతర వివాహం చేసుకున్నందుకు మనస్థాపానికి గురై తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన జమ్మికుంట పట్టణం లో ఆదివారం చోటుచేసుకుంది. పట్టణ సిఐ రవి వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణం లోకి శాలవాడకు చెందిన ఎండి కలీం(45 ) కూతురు జనవరి 2 గురువారం ఇంటి నుండి వెళ్లిపోయి మతాంతర వివాహం చేసుకున్నందుకు మనస్థాపానికి గురై శనివారం తెల్లవారుజామున పురుగుల మందు తాగారు..మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం కు తీసుకువెళ్లగా ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందగా మృతుడి భార్య సహేదా సుల్తానా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవి తెలిపారు.

## జగిత్యాల గ్రంథాలయంలో విద్యార్థులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్



**జగిత్యాల,జనవరి 5, ప్రజా జ్యోతి**

జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థిని లకు పలు సూచనలు చేసిన కరీంనగర్–మెదక్– నిజామాబాద్– అదిలాబాద్ పట్టభద్రుల ఎం ఎల్ సి అభ్యర్థి మదనం గంగాధర్ డి.ఎస్.పి (వి ఆర్ ఎస్) జగిత్యాల పట్టణంలోని గ్రంథాలయమును సందర్శించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో తెలియజేసారు. తను చిన్ననాటి నుండి తినడానికి తిండిలేక ఉండడానికి ఇల్లులేక బాల్యములో జరిగిన సంఘటనలు గుర్తు చేసారు.విద్య వినయేన వర్ధతే సృజనత్మాకత ఉండాలి, అలా ఉంటే ఏదైనా సాధిస్తారు అని చెప్పారు. అలాగే తనకు చట్ట సభలలో అవకాశమివ్వాలని కోరారు.మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని గుర్తు చేయడం జరిగింది.వీరి వెంట విద్య వేత్తలు, విధాత హాస్పిటల్ మేనేజ్మెంట్ నామ్ శంకర్,శనిగరపు.మహేష్,కళ్లెంలక్ష్మణ్,దేవరాజం ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయిలో పట్టణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం

### పదవుల ప్రకటనతో కాంగ్రెస్ లో నయా జోష్

### పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రణవ్ సూచన

**జమ్మికుంట, జనవరి5, ప్రజాజ్యోతి:**



హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్,జమ్మికుంట పట్టణ,మండల,వీణవంక,ఇల్లందకుంట మండలాల పార్టీ అధ్యక్షుల నియామకం ఆదివారం జిల్లా అధ్యక్షుడు,మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పత్రాలు జారీ చేయగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అందరికి అందజేశారు...హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడిగా మేకల తిరుపతి,మండల అధ్యక్షుడిగా కొల్లూరి కిరణ్ కుమార్,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సుంకరి రమేష్,మండల అధ్యక్షుడిగా వీరమనేని పర్శరామరావు,వీణవంక మండల అధ్యక్షుడిగా ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడిగా పెద్ది కుమార్ లు నియమితులైనారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని,పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతీ కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని,రాబోయే రోజుల్లో పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ తగిన గుర్తింపు ఇస్తామని,కార్యకర్తలను కపడుకుంటామని,ఎవరు అధైర్యపడొద్దని అందరికీ అవకాశాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీని బలపరచి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ స్థాయిలో సీట్లు పొంది ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వరి–స్వామిరెడ్డి,హనుమాన్ దేవాలయ చైర్మెన్ కొలిపాక శంకర్,జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య,సాహెబ్ హుస్సేన్,సొల్లు బాబు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కాకతీయ కెనాల్ పరిధిలోని ఎస్కేప్ గేట్ సందర్శన

### చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తాం

### సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు

### నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్

**జమ్మికుంట, జనవరి5, ప్రజాజ్యోతి:**



హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల రైతులకు సాగునీరు అందిస్తామని,దానికి సంబంధించి ఎస్కేప్ గేట్ కింద కల్వల ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు నీరందించి రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.. ఆదివారం మొలంగూర్ క్రాస్ వద్ద ఎస్సారెస్పీ కాకతీయ ప్రధాన కెనాల్ లో గల ఎస్కేప్ గేట్ ను రైతులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మల్లన్నపల్లి,బ్రాహ్మణపల్లి,వీణవంక,రెడ్డిపల్లి,రామకృష్ణాపూర్, నర్సింగాపూర్,లస్మక్కపల్లి,పోతిరెడ్డి పల్లి,జమ్మికుంట మండలంలోని గోవిందాపూర్,విలాసాగర్ గ్రామాల రైతులకు సాగునీరు అందిస్తామని,అధైర్యపడవద్దని తెలిపారు.సంక్రాంతి తర్వాత రైతు భరోసా పథకాన్ని,ఆలాగే గుంట భూమిలేని నిరుపేద వ్యవసాయ రైతు కుటుంబాలకు ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని ఇది రైతులకు శుభవార్త అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని,రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుంగ్-పూ నేర్చుకోవడంతో

# ఆత్మస్థైర్యం పెంపొందుతుంది






### –ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి(జనవరి 05)ప్రజా జ్యోతి:**

కుంగ్-పూ నేర్చుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెంపొందడంతోపాటు,ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఆదివారం ధర్మపురి పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ గార్డెన్స్ లో డ్రాగన్ స్వార్డ్ కుంగ్ -పూ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన 150 విద్యార్థులకు బెల్ట్ లు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆరోగ్యాన్నికాపాడుకోవడంతో పాటు,ఆత్మరక్షణ కోసం ప్రతిఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా బాలికలకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.చిన్నతనం నుండే కుంగ్-పూ లో శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డ్రాగన్ స్వార్డ్ కుంగ్-పూ అకాడమీ ఫౌండర్ రాజమల్లు,ప్రెసిడెంట్ రాజేందర్,జనరల్ సెక్రటరీ కస్తూరి ప్రవీణ్,ఆర్గనైజర్ చంద్రయ్య,లింగంపల్లిరమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల లక్ష్మణ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు




**జగిత్యాల బ్యూరో జనవరి 05 ప్రజా జ్యోతి:**

శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , జీవన్ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**జగిత్యాల బ్యూరో జనవరి 05 ప్రజా జ్యోతి:**

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని మడలేశ్వర స్వామి ఆలయంలో 11 12, 28, 29 వార్డు కు సంబంధించిన నాయకుల ఆధ్వర్యంలో మూలమూర్తికి పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టణంలోని ఆనంద నిలయంలో అనాధ విద్యార్థులకు పనులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండి సమాజసేవలో మరింత ముందుకు వెళ్లాలని రాబోయే రోజుల్లో రాజకీయంగా ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నేటి యువతరానికి జీవన్ రెడ్డి సేవ చేసే విధానం ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, అల్లాల సరిత రమేష్ రావు ,జిల్లా మహిళా యూత్ జనరల్ సెక్రెటరీ వర్షిత రెడ్డి, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నీలం పెద్దులు, నక్క జీవన్, బొల్లి శేఖర్,గిరిధర్, జంగిలి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన ఇనోవేటర్ వెల్ఫేర్ సభ్యులు

**ప్రజా జ్యోతి: జగిత్యాల, జనవరి 5**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కి గురైన జోగినిపెల్లి గ్రామానికి చెందిన మణిదీప్ కు 10000.ఆర్థిక సాయం చేసిన ఇన్నోవేటర్ వెల్ఫేర్ సభ్యులు .. కాశిరెడ్డి మారుతి రెడ్డి. సంజీవ్ రెడ్డి.. అవినాష్ రెడ్డి.. మహర్షి. నాగరాజ్ . రాజేష్.బద్దం తిరుపతి రెడ్డి.. గ్రామస్తులు పాల్గొన్నారు



## అనాథ పిల్లలకు పది వేల రూపాయలు అందజేసిన సామాజిక సేవకులు సూరజ్ శివశంకర్

**జగిత్యాల టౌన్ జనవరి 05 ప్రజా జ్యోతి:**



వారం రోజుల క్రితం తల్లిదండ్రులు ఇద్దరు ఆర్థిక అంశాలతో గొడవవడి క్షణికావేశంలో ఉరి వేసుకొని చనిపోయారు, పిల్లలు అనాథలైనారు. సమాచారం తెలుసుకొని జగిత్యాల జిల్లా సామాజిక సేవకులు సూరజ్ శివ శంకర్ వరంగల్ నగరంలోని గిర్మాజిపేట, లక్ష్మీపురం వీధికి వెళ్ళి ఓని తిరువ తమ్మ రమేష్ మృతుల పిల్లల చదువు కోసం 10వేల రూపాయలు అందజేసి, కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిల్లల చదువు పూర్తి అయ్యేవరకు ఆర్థిక సహాయం అందజేస్తానని శివ శంకర్ హామీ ఇచ్చారు. పిల్లల పెద్దనాన్న మరియు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా దేవాలయాలలో పూజలు



**జగిత్యాల జనవరి 05 ప్రభాతవార్త**

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన సందర్భంగ పురంలోని శ్రీ రామా లింగేశ్వర స్వామి దేవాలయంలో మాజీ సర్పంచ్ పొగళ్ల సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీజగిత్యాల జిల్లా సెక్రెటరీ పుప్పాల రాజశేఖర్ ఉప సర్పంచ్ నరేష్ సునీత మెడపట్ల శేఖర్,తోటసతీష్,ప్రశాంత్,రాము,గంగారెడ్డి,రాజు,చంద్రయ్యతదితరులు స్థానిక దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ధరూర్ లో ఘనంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జగిత్యాల జనవరి 05 ప్రజా జ్యోతి:**

జగిత్యాల మండలంలోని ధరూర్ గ్రామంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలను ధరూర్ గ్రామంలో మాజీ ఎంపిటిసి మాజీ సింగిల్ విందో వైస్ చైర్మన్ శీలం సురేందర్ ఆద్వర్యంలో ధరూర్ గ్రామ మాజీసర్పంచ్ శీలం మల్లేశం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా అలి గుమ్ముల భుచ్చిరాజం గ్రామ కాంగ్రెస్ నాయకులు సమాక్షంలో జీవన్ రెడ్డి అభిమానులతో కలిసి ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు అనంతరం వాల్మీకి అవాసంలో నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎందరో పేదపిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న వాల్మీకి అవాసానికి ఒక రోజు నిర్వహణ అందించారు అనంతరం ఆనంద నిలయంలో అనాథ విద్యార్థులకు పనులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ధరూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ మహేష్ శివ తిరుపతి అఖిల్ మల్లేశం శ్రీనివాస్ గంగరాజం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.